www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 20 ఫిబ్రవరి 2025 | 5 | పశ్చిమ గోదావరి



అగ్రిస్టాక్ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి

జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - గణపవరం

సొంత పొలాలు గల రైతులు తమ వివరాలు అగ్రిస్టాక్ వెబ్‌సైట్‌లో వీలైనంత త్వరగా రైతుసేవా కేంద్రాలు ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మొయ్యేరులోని రైతుసేవా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు ఈ వెబ్‌సైట్ ద్వారా రిజిస్టర్ కావడం వల్ల కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలకు సంబంధించిన రాయితీలు, పంటల బీమా, కనీస మద్దతు ధర, పంట రుణాలకు ఉపయోగపడుతుందన్నారు. ఇంకా రిజిస్టర్ చేయించుకోని రైతులు వెంటనే రైతుసేవా కేంద్రాల వద్దకు వచ్చి రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వైవి.ప్రసాద్, రైతుసేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

యథేచ్ఛగా తవ్వకాలు



ఆకివీడు శివారు బైపాస్ రోడ్డులో ఉన్న పంటచేల పూడికకు మట్టి తోలుతున్న ట్రాక్టర్లు

రెచ్చిపోతున్న మట్టి మాఫియా
చోద్యం చూస్తున్న అధికారులు
రోడ్లన్నీ ధ్వంసం.. మట్టిమయం



ప్రజాశక్తి - ఆకివీడు

జిల్లాలో మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కొన్నిచోట్ల సారవంతమైన భూముల్లో గుట్టుచప్పుడు కాకుండా చెరువులు తవ్వుతుండగా, మరికొన్ని చోట్ల భూముల పూడిక, రియల ఎస్టేట్ వెంచర్లు వేసేందుకు పెద్దఎత్తున మట్టి తోలకాలు సాగిస్తున్నారు. ఇదంతా ఆయా మండలాల్లోని అధికారులకు తెలియదంటే పొరపడినట్లే. ఎందుకంటే పట్టపగలే యథేచ్ఛగా మట్టి ట్రాక్టర్లు రోడ్లపై రయ్యిమంటూ సాగుతున్నాయి. ఆ సమయంలో కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడంతో మట్టి గడ్డలు రోడ్లపై జారిపడి రోడ్డంతా మట్టిమయమవుతోంది. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక పెద్దఎత్తున సొమ్ము చేతులు మారినట్లు తెలుస్తోంది.

జిల్లాలో మట్టి తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా సాగిపోతున్నాయి. ఆ తవ్వకాలు, తరలింపుల్లో నిబంధనలు పాటించకపోగా.. ట్రాక్టర్ల మితిమీరిన వేగం, జారిపడుతున్న మట్టిగడ్డలు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. జిల్లాలో ప్రతి మండలంలో ఇదే పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ఎట్టకేలకు సంక్రాంతి ముందు, తర్వాత కొన్నిరోడ్లపై గోతులను పూడ్చారు. మరికొన్ని రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. ఇవి ఎక్కువగా మండల పరిధిలోని గ్రామాలను కలిపే పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి రోడ్లు. ప్రస్తుతం ఆ రోడ్లన్నీ మట్టిగడ్డలతో నిండి రాకపోకలకు ఇబ్బందికరంగా పరిణమిస్తోంది. ఈ రోడ్లపై రాత్రి 12 గంటల తర్వాత ఉదయం 9 గంటల్లోపు ప్రయాణించాలంటే నరకప్రాయమే. ఎందుకంటే రాత్రివేళలో మంచు ఎక్కువగా కురుస్తోంది. దీంతో మట్టి మెత్తబడి ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి జారిపోతున్నాయి. ఈ క్రమంలో వాహనదారులు గాయాల పాలవుతున్నారు. అదే సమయంలో మట్టి ట్రాక్టర్ల వేగానికి రోడ్లు సైతం దెబ్బతింటున్నాయి. ట్రాక్టర్లే కాదు తీరప్రాంతమైన మొగల్తూరు మండలంలో అయితే టిప్పర్లు మట్టి తరలింపునకు వినియోగిస్తుండటం గమనార్హం. మొత్తంగా మట్టి తరలింపు అటు అధికారులకు, ఇటు తవ్వకందారులకు కాసులు కురిపిస్తుండగా ఆయా రోడ్లపై ప్రయాణించేవారికి మాత్రం గాయాలు మిగుల్చుతున్నాయనడంలో ఎటువంటి సందేహమూ లేదు.

మండలంలో పలుచోట్ల మట్టి తవ్వకాలు, పూడికలు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయి. స్థానిక అయిభీమవరం మలుపులో బైపాస్ రోడ్డు వెంకయ్య కాలవ గట్టు పక్కన ఉన్న సుమారు 10 ఎకరాలు పైబడి పంట భూమిని పూడ్చుతున్నారు. దానికోసం ట్రాక్టర్లు మట్టి తరలిస్తున్నాయి. ఈ మట్టి రవాణా ట్రాక్టర్ల రాకపోకల తీరు అత్యంత ప్రమాదకరంగా ఉంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని, అధికారులను శాసించే మాఫియా సైతం ఎంతోకొంత ఆలోచిస్తారేమోగానీ ట్రాక్టర్ల తోలకం తీరు మాత్రం అవేమీ మాకు పట్టవన్నట్లు, ప్రజల ప్రాణాలతో తమకేమీ సంబంధం లేన్నట్లు ఉంటుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మట్టి తవ్వడానికి, రవాణాకు గనుల శాఖ అనుమతి తప్పనిసరి. మట్టి పూడికకు పంటచేల రూపాన్ని మార్చేందుకు మార్పిడి అనుమతి రెవెన్యూ శాఖ, స్థానిక పంచాయతీ లేదా మున్సిపాల్టీ నుండి విడివిడిగా పొందాలి. రవాణాకు ఆర్‌అండ్‌బి అధికారుల అనుమతి పొందాలి. ఈ నాలుగు శాఖలకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు చెల్లించి ఈ అనుమతులు పొందాలి. మట్టిపూడిక చేసే వాళ్లు కొద్ది మంది మాత్రం రెవెన్యూ శాఖ అనుమతి తీసుకుంటున్నారు. మిగిలిన అనుమతుల గురించి పట్టించుకోవడం లేదు. మట్టి రవాణా సమయంలో రోడ్డు మీద పడిన మట్టి ప్రభావంతో అనేకమంది జారి పడిపోతున్నారు. ఇటీవల జరిగిన రెండు ప్రమాదాల్లో ఇద్దరికి కాళ్లు విరిగి ఆసుపత్రి పాలయ్యారు. అధికారులకు ఈ అక్రమ రవాణా కాసులు కురిపిస్తోందని తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవడంతోపాటు యథేచ్ఛగా రవాణా చేయకుండా, మట్టి రోడ్లపై పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు.

బిడ్డకి జన్మనిస్తూ ఏ తల్లీ మరణించకూడదు

కలెక్టర్ చదలవాడ నాగరాణి




మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

బిడ్డకి జన్మనిస్తూ ఏ తల్లీ మరణించకూడదని, వారి ఆరోగ్య అవసరాలపై స్త్రీ, శిశుసంక్షేమం, వైద్య శాఖల నిరంతర పర్యవేక్షణ ఎంతైనా అవసరమని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం భీమవరం కిరణా మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో ఆమె వైద్య, ఆరోగ్యశాఖ, స్త్రీ, శిశు, సంక్షేమ శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ రెండు శాఖలు సమన్వయంతో పని చేసి గర్భిణుల నమోదు, టీకాలు వేయించడం, పోషకాహార లోపంతో ఎంతమంది పిల్లలు ఉన్నారని గుర్తించడం, వారిలో ఏ లోపాలున్నాయో వైద్యపరంగా పరీక్షలు నిర్వహించడం, వారికి అవసరమైన పోషకాహారం అందించడం, పాఠశాల విద్యార్థులకు ఆర్‌బిఎస్‌కె వైద్య పరీక్షలు, ఎన్‌సిడిసిడి సర్వేలో దీర్ఘకాలికంగా వ్యాధితో ఉన్న వారిని గుర్తించడం, ప్రాథమిక హెల్త్ కమ్యూనిటీ సెంటర్లకు మంజూరైన నిధులను మౌలిక సదుపాయాలకు వినియోగించడం, దోమల వల్ల వచ్చే అంటువ్యాధులు, బర్డ్ ఫ్లూ వంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం తదితర అంశాలు, ఆయా శాఖల లక్ష్యాలు, లోటుపాట్లపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బందితో ఇప్పటికే నాలుగుసార్లు సమీక్షించామన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. పేదలు ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించకుండా చూసే బాధ్యత మీదేనన్నారు. మాతృ, శిశుమరణాలు నియంత్రణ లక్ష్యంగా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తక్కువ బరువు, ఎత్తు కలిగిన చిన్నారులకు పోష్టికాహారాన్ని, వైద్య సహాయాన్ని అందించాలన్నారు. పిహెచ్‌సిల్లో వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటారనే విశ్వాసం ప్రజల్లో కలిగితే ప్రయివేట్ ఆసుపత్రులను ఆశ్రయించే పేదలు అప్పుల పాలు కావాల్సిన అవసరం ఉండదన్నారు. గర్భిణులు పోష్టికాహారం తప్పనిసరిగా తీసుకునేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వారికి సకాలంలో పోష్టికాహారం, ఐరన్, ఫోలిక్ యాసిడ్ తదితర మందులను అందించడం ద్వారా గర్భంలోని శిశువు ఎముకలు దృఢంగా ఉండటంతోపాటు, మెదడు ఎదుగుదల బాగుంటుందని తద్వారా తెలివైన, ఆరోగ్యవంతమైన పిల్లలు జన్మిస్తారని, ఈ విషయాన్ని గర్భిణిల్లో పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. బిడ్డకు జన్మనిస్తూ జిల్లాలో ఏ తల్లీ మరణించకూడదని నొక్కి చెప్పారు. వైద్యులు డ్యూటీ సమయాన్ని కచ్చితంగా పాటించాలన్నారు. అప్పుడే ఓపి పెరగడంతోపాటు సంబంధిత వైద్యులకు, సిబ్బందికి మంచి గుర్తింపు, గౌరవం లభిస్తాయని స్పష్టం చేశారు. బాలింతలకు ఆరు నెలల వరకు వైద్య సహాయాన్ని, సూచనలను అందించాలని తెలిపారు. వేర్వేరు ప్రాంతాల నుండి జిల్లాకు వివిధ పనుల నిమిత్తం వచ్చే కుటుంబాల్లోని మహిళలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమీక్షా సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ బి.భానునాయక్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారి బి.సుజాతారాణి, డిఐఒ డాక్టర్ డి.దేవసుధాలక్ష్మి, డిపిఎంఒ డాక్టర్ సిహెచ్.ధనలక్ష్మి, ఎఒ డాక్టర్ సిహెచ్.భావన, ఎస్ఒ ఎంఎస్.ప్రసాద్, డిప్యూటీ డెమో పి.అనంతలక్ష్మి, పిహెచ్‌సి, యుపిహెచ్‌సిల మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సిడిపిఒలు, సూపర్‌వైజర్లు, ఆశాలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పేదలంటే ఇంత చులకనా..!

విద్యుత్ కనెక్షన్లు పునరుద్ధిస్తామని చెప్పి మాట మార్చడం సిగ్గుచేటు
సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్
తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎస్ఆర్ నగర్ వాసుల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న పేదలు, సిపిఎం నేతలు

ప్రజాశక్తి - పాలకోడేరు

ప్రభుత్వంతోపాటు ఇటు ప్రజాప్రతినిధులకు, అటు అధికారులకు పేదలంటే ఇంత చులకనా అని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ ప్రశ్నించారు. పాలకోడేరు ఎస్ఆర్ నగర్‌వాసుల ఇళ్లకు తొలగించిన విద్యుత్ కనెక్షన్లు పునరుద్ధరిస్తామని చెప్పి మాట మార్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఎస్ఆర్ నగర్‌లో నివాసముంటున్న పేదల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో పేదలు బుధవారం ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ ఎన్‌వి.విజయలక్ష్మికి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ సోమవారం రాత్రి నుండి విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో అనేకమంది మంచానపడ్డ వృద్ధులు, రోగులు, చిన్నారులు నిద్రలేకుండా గడుపుతున్నారన్నారు. ప్రభుత్వ భూముల్లో పేదలు పాగా వేసినా అధికారులు పట్టించుకోలేదని అని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్ఆర్ నగర్ పేదలు నివసిస్తున్న ప్రాంతం నుండి పంటకాలువ కలుషితమవుతుందని ఎవరైతే గగ్గోలు పెడుతున్నారో వారు ముందు తాము నివసిస్తున్న గ్రామం మురుగునీరు ఏ పంట కాలువలో కలుస్తుందో తెలుసుకుని మాట్లాడాలన్నారు. పేదల ఇళ్లను తొలగించే ప్రయత్నం చేస్తే వారికి అండగా సిపిఎం, ప్రజాసంఘాలు నిలుస్తాయన్నారు. విద్యుత్ కనెక్షన్లు పునరుద్ధరిస్తామని తహశీల్దార్ హామీ ఇవ్వడంతో పేదలు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మెట్ల రామారావు, ఎర్ర బంగారయ్య, బల్ల నరేష్, జోగి నరసింహమూర్తి, తమ్మినేడి వెంకటరమణ, నక్క దుర్గాప్రసాద్, నాగవరపు నాగమణి, మద్దాడ మల్లి, బాజింకి నాగలక్ష్మి, గుడాల బుల్లెమ్మ, దొంగ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

డిఎస్‌పిచే పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - నరసాపురం

ఈ నెల 27న జరిగే ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను నరసాపురం డిఎస్‌పి డాక్టర్ జి.శ్రీవేద బుధవారం తనిఖీ చేశారు. పట్టణంలో మున్సిపల్ యుపి స్కూల్, టైలర్ ఎలిమెంటరీ, హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. కేంద్రంలో ఉన్న సదుపాయాలు, ఓటర్ల జాబితా, లైటింగ్ తదితర అంశాలను తనిఖీ చేశారు. అనంతరం డిఎస్‌పి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఆమె వెంట నరసాపురం టౌన్ సిఐ బి.యాదగిరి ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీవేద

దిడ్ల వీరరాఘవులును గెలిపించండి

ఉన్నత విద్యావంతులకే
ఓటు వేయండి
ప్రజాసంఘాల విస్తృత ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నేతలు

ప్రజాశక్తి - వీరవాసరం

పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి దిడ్ల వీర రాఘవులును గెలిపించాలని కోరుతూ రైతు, చేతివృత్తిదారులు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం బాలేపల్లి, అండలూరు, తమ్మినీడివారిపాలెం, తోలేరు, ఉత్తరపాలెం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎపి చేతి వృత్తిదారుల సంఘాల రాష్ట్ర నాయకులు జుత్తిగ నరసింహామూర్తి మాట్లాడుతూ ప్రజల కష్టాలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, కార్మికుల సమస్యలపై మంచి అవగాహన కలిగిన ఉద్యమ నాయకులు వీర రాఘవులును గెలిపించాలన్నారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు కూటమి ప్రభుత్వం రాజకీయ రంగు పలిమి ప్రలోభాలు పెట్టి విద్యావంతులకు స్వేచ్ఛ లేకుండా చేయడం అన్యాయమన్నారు. డిఎస్‌సి వాయిదాల పరంపర కొనసాగుతుందని, సూపర్ సిక్స్ వాగ్దానాల ఊసే లేదని విమర్శించారు. అంగనవాడీలు పోరాడి సాధించుకున్న 11 హామీలు అమలు చేయకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. రైతుసంఘం నాయకులు బాల విజయకుమార్ మాట్లాడగా, పోతుల మృత్యుంజయ, లింగం సత్యనారాయణ, మరిడి వెంకటరత్నం, తాళ్లూరి రాము, కిలాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆచంట: రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, నిరుద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వీటి పరిష్కారానికి పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి దిడ్ల వీర రాఘవులుకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్‌విఎన్.శర్మ పిలుపునిచ్చారు. బుధవారం రాఘవులు విజయాన్ని కాంక్షిస్తూ కొడమంచిలిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ కులమత రాజకీయాలకు అతీతంగా ఉన్నత విద్యావంతులైన దిడ్ల వీర రాఘవులుకు పట్టభద్రులు అంతా విజ్ఞతతో తమ ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పి.మోహన్‌రావు, బండి రంగారావు, కమల్, ఎల్లమల్లి కృష్ణమూర్తి, కాశీ, రుద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

శ్మశాన భూమిని ఆనుకుని రొయ్యల చెరువు తవ్వకం

పనులు వెంటనే ఆపాలని దళితుల వినతి



దళితుల శ్మశానానికి అనుకుని తవ్వేస్తున్న రొయ్యల చెరువు

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలోని చించినాడ గ్రామంలో ఏటిగట్టు దిగువన నాలుగు తూముల కల్వర్టు సమీపంలోని దళితులకు చెందిన శ్మశాన భూమిని ఆనుకుని గ్రామానికి చెందిన ఒక రైతు అక్రమంగా రొయ్యల చెరువును తవ్వేస్తున్నారని, దీనిపై అధికారులకు విన్నవించినా ఎటువంటి స్పందనా కరువైందని ఆ గ్రామానికి చెందిన దళిత నాయకులు కానేటి బాలరాజు, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. వారు స్థానికంగా బుధవారం మీడియాతో మాట్లాడారు. వందల ఏళ్లుగా పెదపేటకు చెందిన దళితులు, స్థానిక కొలువుల పక్కన ఉన్న శ్మశాన భూమిలో ఎవరైనా చనిపోతే ఖననం చేస్తున్నామని, అయితే ఇప్పటి వరకూ ఖాళీగా ఉన్న కొలువులను, దానిపక్కనే ఉన్న మరికొంత ప్రభుత్వ భూమిని సంబంధిత రైతు కబ్జా చేసి అక్రమంగా రొయ్యల చెరువును తవ్వేస్తున్నారని తెలిపారు. దీని కారణంగా ఇక దళితులు ఎవరైనా చనిపోతే అక్కడ పూడ్చిపెట్టుకునే పరిస్థితి ఉండదని, రొయ్యల చెరువు కారణంగా రెండు, మూడు అడుగులు గొయ్యి తీస్తే నీరు వచ్చే పరిస్థితి ఉంటుందని వాపోయారు. శ్మశానానికి కనీసం 10 మీటర్లు దూరంలో చెరువును తవ్వుకున్నా తమకు అభ్యంతరం లేదని, అధికారులకు ఫిర్యాదు చేసినా అవేవీ లెక్కచేయకుండా సంబంధిత రైతు రొయ్యల చెరువును ఆగమేఘాలపై తవ్వేస్తూ బయటి నుండి టిప్పర్ లారీలతో మట్టిని తీసుకొచ్చి గట్టు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. వరదల సమయంలో కొలువుల వెంట వరద నీరు దిగువకు వెళ్లేందుకు వంద సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన నాలుగు తూములను కూడా నీరు వెళ్లకుండా అడ్డుకట్ట వేశారని, వరదొస్తే కొలువుల వెంట నీరు వెళ్లే పరిస్థితి లేదని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి చెరువు తవ్వకాన్ని ఆపి దళితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్మశాన భూమిని సర్వే చేయించాలని వినతి

చించినాడ ఏటిగట్టు దిగువన ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఉన్న 72 సెంట్లు శ్మశాన భూమిని వెంటనే సర్వే చేయించి దళితులకు శ్మశాన స్థలంగా కేటాయించాలని పంచాయతీ కార్యదర్శి మాదాసు హరిప్రసాద్‌కు దళితులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు గొల్ల ఏడుకొండల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ రికార్డుల ప్రకారం 72 సెంట్ల శ్మశానభూమిగా ఉన్నా ఆ భూమి అగ్రవర్ణ పెత్తందారుల చేతుల్లో ఆక్రమణకు గురై ఉందని, దీన్ని వెంటనే సర్వే చేయించి దళితులకు శ్మశాన స్థలంగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్ మాట్లాడుతూ 72 సెంట్లు శ్మశాన స్థలాన్ని సర్వే చేయించి రాళ్లు పాతిస్తానని హామీ ఇచ్చారు.

సమిష్టి కృషితో దోమలను అరికడదాం

మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు




ఖాళీ డ్రమ్‌ను పరిశీలిస్తున్న అధికారి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రజల భాగస్వామ్యంతో దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, బోధకాలు, మెదడువాపు వ్యాధులను అరికట్టవచ్చునని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు సూచించారు. బుధవారం కడకట్ల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 31, 32 వార్డులలో జరుగుతున్న వెక్టార్ కంట్రోల్ హైజీన్, ఫ్రై డే డ్రైడే వెక్టార్ కంట్రోల్ హైజీన్ కార్యక్రమాల అమలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టుటలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, తద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరి కట్టవచ్చునని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శి వెంకటలక్ష్మి, శానిటేషన్ కార్యదర్శి శ్రీనివాసరావు, ఆశా కార్యకర్తలు రమణ, ప్రశాంతి, సుజాత, దుర్గ, కళ్యాణి, ఆరోగ్య సహాయకులు ఇ.కాంతారావు, అంగన్వాడీ కార్యర్తలు పాల్గొన్నారు.

వెంపటాపుకు ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్ 2024 అవార్డు

ప్రజాశక్తి - తణుకు



వెంకటాపు

ఉత్తరప్రదేశ్ బరెల్లికి చెందిన కళారత్నం ఫౌండేషన్ ఆఫ్ ఆర్ట్ సొసైటీ వారు ఇటీవల నిర్వహించిన ఇంటర్నేషనల్ ఆన్‌లైన్ గ్రూప్ ఆర్ట్ ఎగ్జిబిషన్, కాంపిటీషన్‌లో ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ వెంపటాపు రెండు అవార్డులు సొంతం చేసుకున్నారు. కళారత్నం అవార్డుతో పాటు ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్ 2024 అవార్డును ఆర్ట్ సొసైటీ నుంచి అందుకున్నానని వెంపటాపు బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా వెంపటాపు మాట్లాడుతూ పోటీ, ఆర్ట్ ఎగ్జిబిషన్లో పలు దేశాల చిత్రకారులు తమ తమ ప్రతిభను కనబరిచారని తెలియజేశారు. అంతర్జాతీయంగా జరిగిన ఎగ్జిబిషన్లో రెండు అవార్డులు రావడం పట్ల వెంపటాపును రచయిత, కళాకారుడు వాడ్రేవు సుందరరావు, కవి తాడినాడ భాస్కరరావు, చిత్రకళ ఉపాధ్యాయులు బొడ్డేటి శ్రీనివాస్, ఆర్‌వివి.సత్యనారాయణ, తణుకు పట్టణ ప్రముఖులు, స్వగ్రామం ఇరగవరం ప్రముఖులు, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్, తంగిరాల గోపాలకృష్ణశర్మ, నీలిరోతు త్రిమూర్తులు, శిరిగినీడి నాగేశ్వరరావు, పొన్నా రామకృష్ణ, యలమర్తి రాంబాబు అభినందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోపాలన్

బుల్డోజర్ రాజకీయాలు ఆపాలి

అభివృద్ధి పేరిట పేదల ఇళ్లు కూల్చితే ఊరుకోం
కాలుష్యం ఎవరి వల్ల వస్తుందో నిరూపిస్తాం.. సిద్ధమేనా
ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణంరాజుకు సిపిఎం సవాలు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

అభివృద్ధి ముసుగులో పేదల ఇళ్లను తొలగించే బుల్డోజర్ రాజకీయాలను తక్షణం విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలుష్యం పెరుగుతుందనే కారణంతో కాలువలు, పంటబోదెల పక్కన ఏళ్ల తరబడి నివశిస్తున్న పేదల ఇళ్లను అత్యంత దౌర్జన్యంగా కూల్చివేయడం దారుణమన్నారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా పేదల ఇళ్లకు కరెంట్ కనెక్షన్ తీసేయడం అన్యాయమని తెలిపారు. జిల్లాలో అసలు కాలుష్యం దేనివల్ల వస్తుందో సిపిఎం నిరూపిస్తుందని, ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణంరాజు నిరూపించగలరా అని ప్రశ్నించారు. జిల్లాలో కాలుష్యం సమస్యపై సిపిఎం అనేక దఫాలుగా పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ఎన్నో అక్రమ కేసులు బనాయించినా, నిర్బంధాలు విధించినా నికరంగా సిపిఎం పోరాడిందని తెలిపారు. ఆకివీడు మండలం ఐ.భీమవరం నుంచి, పాలకోడేరు మండలం ఎస్ఆర్ నగర్ వరకు కాలుష్యం పేరుతో పేదల ఇళ్లను కూల్చివేయడం సరికాదన్నారు. పేదల ఇళ్ల వల్లే కాలుష్యం వస్తుందో, జిల్లాలోని పరిశ్రమలు, ఆక్వా చెరువుల వల్ల కాలుష్యం వస్తుందో నిరూపించడానికి తాము సిద్ధమని, మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. అభివృద్ధి కోసం చేసే పనులకు సిపిఎం మద్దతు ఇస్తుందని, అయితే అభివృద్ధి పేరుతో పేదలను రోడ్ల పాల్జేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. భూస్వాములు, పెత్తందారులకు భూమిని కట్టబెట్టడానికే పేదల ఇళ్లను కూల్చేస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నియోజకవర్గంలో వేలాదిగా ఉన్న ఉప్పునీటి బోర్లు రఘురామకృష్ణంరాజుకి కన్పించడం లేదా అని ప్రశ్నించారు. కాలుష్యం కోసం ఆలోచిస్తే ఉప్పునీటి బోర్లను రద్దు చేయాలిగా అని అన్నారు. ఎంఎల్ఎకు చిత్తశుద్ధి ఉంటే పెత్తందారుల ఆక్రమణల్లో ఉన్న ప్రభుత్వ, పోరంబోకు, అసైన్డ్ భూముల వివరాలను వెలికి తీసి బహిరంగపర్చగలరా అని సవాలు చేశారు. సమావేశంలో జిల్లా నేతలు బి.వాసుదేవరావు, జక్కంశెట్టి సత్యనారాయణ, పాలకోడేరు మండల కార్యదర్శి ఎస్.ఆశ్రియ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి : డివైఇఒ

ప్రజాశక్తి - వీరవాసరం



మాట్లాడుతున్న డివైఇఒ రమేష్

పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకొని నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా సాధన చేయాలని భీమవరం ఉప విద్యాశాఖ అధికారి నారగన రమేష్ అన్నారు. భీమవరం ఉప విద్యాశాఖ అధికారిగా బుధవారం బాధ్యతలు చేపట్టిన ఆయన అనంతరం వీరవాసరం ఎంఆర్‌కె జెడ్‌పి ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదో తరగతి వరకూ వీరవాసరం ఎంఆర్‌కె జెడ్‌పి ఉన్నత పాఠశాలలో చదువు పూర్తిచేసిన ఇదే పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేశారు. అత్తిలి మండల విద్యాశాఖాధికారిగా, ప్రస్తుతం ఉప విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టి వెంటనే తాను చదువుకున్న పాఠశాలను సందర్శించాలనే ఉద్దేశంతో ఇక్కడకు వచ్చినట్లు రమేష్ తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తన మిత్రులను కలుసుకున్నారు. తొలుత ఎంఆర్‌కె విద్యాసంస్థల దాత మద్దాల రామకృష్ణమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మద్దాల రామకృష్ణమ్మ దాతృత్వంలో వీరవాసరం గ్రామం విద్యానిలయంగా మారిందన్నారు. అటువంటి దాత నిర్మించిన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులంతా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 ఎం.శ్రీమన్నారాయణ, ప్రధానోపాధ్యాయుడు జుత్తిగ శ్రీనివాసరావు, పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గుండా రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

సివిల్ జడ్జి జి.గంగరాజు

నరసాపురం : మార్చి 8వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, కక్షిదారులకు సమన్యాయం అందించుటలో పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని నరసాపురం సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) జి.గంగరాజు అన్నారు. బుధవారం స్థానిక కోర్ట్ హాల్‌లో పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ రాజీ చేయడానికి వీలుపడే కేసులను ముందుగా గుర్తించి, ఇరుపార్టీలకు నోటీసులు ఇచ్చి కౌన్సెలింగ్ ఇవ్వడం వల్ల కొన్ని కేసులను రాజీ చేయవచ్చునని, లోక్ అదాలత్ ప్రాముఖ్యతను, ముఖ్యోద్దేశం కక్షిదారులకు వివరించాలన్నారు. ఇప్పటికే గ్రామాలలో పారా లీగల్ వాలంటీర్స్ ద్వారా లోక్ అదాలత్ ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె.శ్రీనివాస్, సిఐలు బి.యాదగిరి, జి.దుర్గాప్రసాద్, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న మహిళా వాకర్స్ సభ్యులు

నిత్యావసర వస్తువుల పంపిణీ

తాడేపల్లిగూడెం : ఎయిర్ స్ట్రిప్ మహిళా వాకర్స్ అధ్యక్షురాలు వనపర్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కొండయ్య చెరువు వద్దగల లార్డ్ ఆఫ్ లైఫ్ అనాథాశ్రమంలో గల పిల్లలకు వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ గుంటూరి రామరాజు చేతుల మీదుగా బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువులు, విద్యాసామగ్రి, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ రామరాజు మాట్లాడుతూ దాతలు మరింత మంది ముందుకు వచ్చి పేద విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంట్ల కనకదుర్గ, ఎం.చంటమ్మ, కె.రామలక్ష్మి, టి.అరుణకుమారి, జి.లక్ష్మి, వి.భార్గవి పాల్గొన్నారు.

'విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని పరిరక్షించాలి'

తాడేపల్లిగూడెం : విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని పరిరక్షించాలని, యూనివర్సిటీల్లో రాజకీయ జోక్యం నిషేధించాలని, ప్రైవేటు విశ్వవిద్యాలయాల కోసం వ్యతిరేకించాలని జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఐసా) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నన్నయ్య యూనివర్సిటీ సబ్ సెంటర్ వద్ద విద్యార్థులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐసా జిల్లా కార్యదర్శి టి.అప్పలస్వామి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని పరిరక్షించాలని, విశ్వవిద్యాలయాల్లో వీసి నియామకాలు, రాష్ట్రాల హక్కులను కాలరాసేలాకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిపై దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసా సభ్యులు బి.సౌజన్య, డి.దేవి, ఎం.మానస, జ్ఞానేంద్ర, ఎ.ప్రదీప్ పాల్గొన్నారు.

'నిరుపేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి'

పాలకొల్లు : రాష్ట్రవ్యాప్తంగా ఇంటి స్థలం లేని నిరుపేదలకు పట్టణంలో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు భూమి ఇస్తామంటూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. బుధవారం పాలకొల్లు తహశీల్దార్ కార్యాలయం ఎదుట పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పేదలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఇళ్ల లేని నిరుపేదల నుండి ఇంటి స్థలం కోసం అర్జీలను పూర్తి చేయించి, అర్జీదారులకు వాటిని తహశీల్దార్కు అందజేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, ఎపి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నెక్కంటి జగదాంబ పాల్గొన్నారు.

'నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం'

ఉండి : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే తమ లక్ష్యమని ఉమ్మడి గోదావరి జిల్లా ఎంఎల్సి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ అన్నారు. బుధవారం ఉండి డిసి ఉపాధ్యక్షులు మంతెన సాయి లచ్చిరాజు ఇంటి వద్ద నుంచి ప్రారంభించిన ఎంఎల్సి ఎన్నికల ప్రచారంలో పేరాబత్తుల రాజశేఖర్, నియోజకవర్గ జనసేన ఇన్ఛార్జ్ జుత్తిగ నాగరాజు, కనుమూరి భరత్ పాల్గొన్నారు. టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, జనసేన మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షుడు యర్రా ప్రేమ్ పాల్గొన్నారు.

పాలకోడేరు : గొల్లలకోడేరులో టిడిపి ఎంఎల్సి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పంచాయితీ కార్యాలయం, గ్రంథాలయం, పశువుల ఆసుపత్రి, ఆయుర్వేద ఆసుపత్రి, అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగ సిబ్బందికి కరపత్రాలు పంపిణీ చేసి ఓటు వేయాలని అభ్యర్థించారు.

మొగల్తూరు : కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. శాసనమండలి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల బరిలో నిలిచిన పేరాబత్తుల రాజశేఖరం గెలిపించాలని మండలంలోని పట్టభద్రుల ఇళ్లకి వెళ్లి బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో గుబ్బల నాగరాజు ఉన్నారు.

తాడేపల్లిగూడెం: పట్టణంలోని పలు ప్రయివేట్ స్కూల్స్లో గ్రాడ్యుయేట్ ఎంఎల్సి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం బలపరుస్తూ ఓటర్లను బొలిశెట్టి రాజేష్ అభ్యర్థించారు. ఓటర్లు తమ ఓటు వేయాలసిందిగా కోరారు.

'శివరాత్రి ఉత్సవాలకు రావాలి'

నరసాపురం : మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామంలో శ్రీదుర్గా లక్ష్మణేశ్వర స్వామి ఆలయం శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. కేంద్ర సహాయ మంత్రి, నరసాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మను బుధవారం జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ (చిన్నా) మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 26న జరిగే శివరాత్రి ఉత్సవాలకు కేంద్ర మంత్రికి ఆహ్వాన పత్రిక అందించి రావాలని కోరారు.


అధ్యాపకులను సన్మానిస్తున్న యాజమాన్యం

సేవారంగంలో నిష్ణాతులకు సత్కారం

నరసాపురం : తెలుగు తేజం జాతీయ పురస్కారం సాధించిన స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ వి.స్వామినాథం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విస్స వీసా మాణిక్యాలరావులను స్వర్ణాంధ్ర యాజమాన్యం బుధవారం ఘనంగా సత్కరించింది. ఇటీవల రాజమహేంద్రవరంలో పిల్లాంత్రోపిక్ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో గోదావరి ఉత్సవ్ 2025 నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విభిన్న రంగాలలో నిష్ణాతులను సత్కరించారు. దీనిలో భాగంగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన స్వర్ణాంధ్ర కళాశాల అధ్యాపకులు డాక్టర్ వి.స్వామినాథం, సేవా రంగంలో విశిష్ట సేవలు అందించిన ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ వీసా మాణిక్యాలరావులకు అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కెవి.సత్యనారాయణ, కోశాధికారి కెవి.స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, జి.సత్యనారాయణ, టివి.ప్రసాద్, పులపర్తి వెంకటేశ్వరరావు, ఎస్.కీర్తికుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.గోపీచంద్ అవార్డు గ్రహీతలను అభినందించారు.

లెప్రసీ కాలనీ వాసులకు గుడ్డ సంచుల పంపిణీ

భీమవరం టౌన్: మున్సిపల్ అర్బన్ హెల్త్ సెంటర్, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశాల మేరకు 7వ వార్డు కుష్టు వ్యాధిగ్రస్తుల కాలనీ వాసులకు ఉచితంగా గుడ్డ సంచులను అందించే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లెప్రసీ కాలనీ అధ్యక్షులు కె.వీర్రాజు మాట్లాడుతూ మా కాలనీలో ఈ క్షణం నుంచే ప్లాస్టిక్ వస్తువులను విస్మరించి, ప్లాస్టిక్ రహిత కాలనీగా చేస్తామని, మన ఆరోగ్యాల కోసం అధికారులు ఇటువంటి అవగాహనా కార్యక్రమాలను చేపట్టడం గొప్ప విశేషమని అన్నారు. సభ్యులు నరసింహమూర్తి, జార్జి, శేషయ్య ప్లాస్టిక్ నిషేధంపై మాట్లాడారు. సర్ సివి రామన్ స్కూల్ సెక్రటరీ రావనం వేణుగోపాల రావు మాట్లాడుతూ ఇటువంటి కాలనీలో గుడ్డ సంచులను ఉచితంగా అందిస్తున్నామన్నారు. చెరుకువాడ రంగసాయి ప్లాస్టిక్ నిషేధ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ నాగరాణి, మున్సిపల్ అధికారుల సూచన మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, 142 గుడ్డ సంచులను ఉచితంగా అందించామని తెలిపారు. 7వ వార్డు మున్సిపల్ సెక్రటరీ కె.సందీప్ పాల్గొన్నారు.

'సామూహిక ఎలుకల నిర్మూలన' వినియోగించుకోవాలి

ఉండి : మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఉన్న రైతు సేవా కేంద్రాలలో గురువారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.సంధ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు గురువారం ఎలుకలు నివసించే అన్ని బొరియలు గుర్తించి వాటిని మట్టితో పూడ్చి, వాటిని గుర్తించేందుకు వీలుగా గుర్తులు పెట్టాలని ఆమె సూచించారు. రెండో రోజు శుక్రవారం ముందు రోజు పూడ్చిన బొరియలను గుర్తించి అవి తెరిచి ఉంటే వాటిలో ఎలుకలు ఉన్నాయని నిర్ధారించుకుని రాష్ట్ర ప్రభుత్వంచే ఉచితంగా పంపిణీ చేసే బ్రోమోడయోలిన్ మందును చిన్న చిన్న పొట్లాలుగా చేసి తెరిచిన బొరియలలో ఉంచి మరలా మట్టితో పూడ్చడం ద్వారా ఎలుకల ఉధృతిని నివారించవచ్చని వారు తెలిపారు. రైతులందరూ తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల్లో ప్రభుత్వంచే ఉచితంగా పంపిణీ చేయుచున్న బ్రోమోడయోలిన్ మందును పొందాలని ఆమె తెలిపారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఆకివీడు : ఈనెల 20, 21 గురు, శుక్ర వారాల్లో మండలం అంతటా సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం చేపడుతున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎ.ప్రియాంక చెప్పారు. ఎలుకలకు వేసే ఎరను ఎవరికి వారు సొంతంగా కూడా తయారు చేసుకోవచ్చు అన్నారు. అందుకు అవసరమైన మందును ప్రభుత్వం సరఫరా చేస్తుందని చెప్పారు. రైతులు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి, ఆ కేంద్రాల వద్ద ఎలుకల ఎర పొట్లాలు తీసుకోవచ్చునని తెలిపారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీ పరీక్షల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తణుకు

ఇంజనీర్స్ సిండికేట్స్ నోబెల్ మైండ్స్ వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన జనరల్ నాలెడ్జి, సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీ పరీక్షలో తణుకు భాష్యం స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారని భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ ఎ.శ్రీమన్నారాయణరెడ్డి తెలియజేశారు. 7వ తరగతి విద్యార్థి కె.ధీరజ్శ్రీవిష్ణు రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానాన్ని, 9వ తరగతి విద్యార్థిని పి.లాస్యప్రియ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని, 6వ తరగతి విద్యార్థి కె.మోక్షిత్సాయి తృతీయ స్థానాన్ని సాధించి టేబుల్ ఫ్యాన్, కెటిల్, గోల్డ్ మెడల్స్ను, ప్రశంసా పత్రాలను గెలుచుకున్నారన్నారు. వివిధ తరగతులు చదువుతున్న విద్యార్థులు పాల్గొని వివిధ బహుమతులు, ప్రశంసా పత్రాలను సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ జివి.పాండురంగారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

పాలకొల్లు : పాలకొల్లు పట్టణంలోని జివిఎస్వి ఆర్ఎం మున్సిపల్ పాఠశాలలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం భవానీప్రసాద్ రాయపూడి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ 1870లో సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే పూణేలో శివాజీ జయంతి వేడుకలను ప్రారంభించారని, దీనిని ఇప్పుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిగా పిలుస్తారని చెప్పారు. 1869లో మహాత్మా జ్యోతిబాపూలే ఎంతో కృషితో పాలపచోలిలోని చెట్లు, పొదల మధ్య దాగి ఉన్న శివాజీ సమాధిని కనుగొన్నారని, ఆయన సమాధిని శుభ్రం చేసి పూలతో అలంకరించారని చెప్పారు. మరాఠా సామ్రాజ్యాన్ని పునరుద్ధరించడంలో ఆ గొప్ప యోధుడి పాత్రను గౌరవించడం, అతని విస్తారమైన వారసత్వాన్ని జరుపుకోవడం ఈ జయంతి ప్రధాన లక్ష్యం అన్నారు.

భీమవరం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.12(1744533)/2019/డి.బి తేది.18-02-2025

భీమవరం పురపాలక సంఘ పట్టణ పరిధి పురపాలక సంఘములో <u>షార్టు టెండరు నోటీసు నెం.24(1-2) /BHI/General/2024-25/E1/E2 & షార్టు టెండరు నోటీసు నెం.24(3) /BHI/General/2024-25/E2</u> లోని జనరల్ ఫండ్స్ నుండి 3 పనులకు సంబంధించి **రూ.28.12 లక్షలతో** ఇ-ప్రోక్యూరుమెంటు ద్వారా టెండర్లు జి.వో.ఎమ్.ఎస్. నెం.94 లేక దానిపై ఇతర అనుబంధ జి.వోల ప్రకారం రిజిష్టరు కాంట్రాక్టర్లు నుండి కోరబడుచున్నవి.

మిగిలిన వివరములు ఇప్రోక్యూరుమెంటు మార్కెట్టు www.tender.apeprocurement.gov.in లేదా కమీషనరు, భీమవరం పురపాలక సంఘం, ప.గో.జిల్లా (సెల్: 9849906540, 9849906543) వారిని సంప్రదించగలరు.

సం/- **కమీషనరు, భీమవరం పురపాలక సంఘం**

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి మండలం, అత్తిలి గ్రామానికి చెందిన కర్రిమజ్జి ఆనందరావు, తండ్రి: అప్పారావు కు చెందిన అత్తిలి గ్రామములో **ఆర్.ఎస్.నెం. 847/7లో 110 1/2 గజముల స్థలమునకు చెందిన డాక్యుమెంట్ నెం.351/2001** డాక్యుమెంటు పోయినది. దొరకిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

అయినవల్లి వెంకటేశ్వరరావు
అడ్వకేట్, తణుకు.
సెల్: 9395375484

పాస్పోర్టు పోయినది

దొంగ సత్యారావు, భర్త: రాఘవులు, డోర్ నెంబర్: 4-206, పటమ్మపేట, చాగల్లు, ఏలూరు జిల్లా, ఎపి ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నేను 02-03-2017 లో వైజాగ్ పాస్పోర్ట్ ఆఫీసులో **P7904858 పాస్పోర్ట్** పొందియున్నాను. ది.20-01-2025 న నా ఒరిజినల్ పాస్పోర్ట్ తీసికొని చాగల్లు నుంచి సత్యనారాయణపురం, భగ్గేశ్వరంలో ఉన్న మా బంధువు ఇంటికి పాస్పోర్ట్ గురించి మాట్లాడటానికి వచ్చి జెరాక్స్ తీయడానికి బైక్ పై వెళ్ళగా నా ఒరిజినల్ పాస్పోర్ట్ దారిలో పడిపోయింది.ఎవరికైనా దొరికిన నా పై అడ్రస్ కు అందజేయగలరు. **నా సెల్ ఫోన్ 7995317904.**

గ్రామపంచాయతీ కార్యాలయం, బొద్దనపల్లి, ఆగిరిపల్లి మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం./2025 తేది.17-02-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం-బొద్దనపల్లి గ్రామపంచాయతీ యొక్క ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా సిబ్బందికి నియమకం చేయుటకు సీల్డు వేసిన టెండర్లు ది. 24-02-2025వ తేదిన ఉదయం గం. 11.30 ని॥లకు పంచాయతి కార్యదర్శి వారిచే గాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. మరియు అదేరోజు గం. 12.30 ని॥లకు హాజరైన టెండరుదారులు సమక్షములో సదరు టెండర్లు తెరవబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు ఆఫీసు పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరములు	కాలము	ధరావత్తు (రూ॥)
1.	1) పారిశుద్ధ్యం-ప్రజారోగ్యం నిర్వహణ - 2 2) మంచినీటి సరపరా నిర్వహణ - 3 3) వీధి విద్యుత్ లైట్లు నిర్వహణ - 1	ది. 01-4-2025 నుండి 31-3-2026 వరకు 1 సం॥ము కాలము వరకు	రూ. 500/-

గమనిక:- నిధుల నిల్వలు బట్టి నెలకు ఒక పర్యాయము జీతాలు చెల్లించబడును.

సం/- **శ్రీ ఇ. రామకృష్ణ,** పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, బొద్దనపల్లి

డాక్యుమెంట్స్ పోయినవి

ఏలూరు జిల్లా, ఏలూరు కార్పొరేషన్, నిమమకాయల యార్డు వెనుక, ఎస్.ఎమ్.ఆర్. నగర్ కాపురస్తులు చెబతిని మేరీ సువర్ణం, భర్త: గుజ్జుల స్టాన్లి జాన్సన్ అను నేను ది.18-02-2025వ తేదీన నాయొక్క ఒరిజినల్ డాక్యుమెంట్సుని బ్యాగులో పెట్టకొని డి.ఇ.ఓ. ఆఫీసుకి వస్తుండగా మార్గమధ్యలో అనగా వసంతమహల్ వద్దకు వచ్చి హోటల్లో టిఫిన్ తిని తిరిగి బండి వద్దకు వచ్చి చూడగా లేవు. పోయినవి. **డాక్యుమెంట్స్, ఖాళీ ప్రామిసరీ నోట్లు 03, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీమడోలు బ్రాంచి అకౌంట్ నెం. 34420659995 యొక్క చెక్ బుక్స్ రెండు బుక్ నెం.1: 383911 టు 383960 మరియు బుక్ నెం.2: 384011 టు 384060 గల రెండు చెక్ బుక్కులు** ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

గుజ్జుల స్టాన్లి జాన్సన్
తండ్రి: గుజ్జుల యేసుపాదం (లేటు),
ఏలూరు కార్పొరేషన్, నిమ్మకాయల యార్డు వెనుక, ఎస్.ఎమ్.ఆర్.నగర్, ఏలూరు.

గ్రామపంచాయతి కార్యాలయం, వల్లూరు, ఆచంట మండలం

టెండరు ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట మండలం, వల్లూరు గ్రామ పంచాయితి యొక్క ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా సిబ్బందికి నియామకం చేయుటకు సీల్డు టెండర్లు ది.02-03-2025వ తేదీన ఉదయం గం.11.30 ని॥లకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. మరియు అదేరోజు గం.12.30 ని॥లకు హాజరైన టెండరు దారలు సమక్షములో సదరు టెండర్లు తెరవబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు ఆఫీసు పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

క్రమ సంఖ్య	ఐటం వివరం	పోస్టుల సంఖ్య	చెల్లింవలసిన ధరావత్తు మొత్తం
1.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన నీటి సరఫరా పనులు నిర్వహణ కొరకు	4	రూ.100/-
2.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన పారిశుధ్య పనులు నిర్వహణ కొరకు	7	రూ.100/-
3.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన వీధి లైట్లు పనులు నిర్వహణ కొరకు	2	రూ.100/-
4.	2025-2026 సం॥రం నకు గాను ఎలక్ట్రికల్ సామానులు సరఫరా		రూ.100/-
5.	2025-2026 సం॥రం నకు గాను ప్రజా ఆరోగ్య సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-
6.	2025-2026 సం॥రం నకు గాను నీటి సరఫరా సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-

పి.చంద్రశేఖరరావు
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి,వల్లూరు

PUBLIC NOTICE

Under the instructions of my client M/S. Shriram Finance Ltd. Aswaraopeta Branch Rep. by its Branch Manager it is stated that Smt. Manepalli Phatima Rani, W/o. Laxminarayana, 25 Years, Business, R/o. Ganijerla Village, Chinthalapudi Mandal, Eluru District is creating mortgage against her property shown below as security for the proposed trade loan. It anybody having any objection, they can send the objection to me or to my client within 5 days from the date of pubication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

Vacant house place of an extent of 242 Sq. Yards or Ac.0.05 cents in R.S.No.182-3 situated at Ganijerla Village, Chinthalapudi Mandal, Eluru District bounded by:
East: Panchayat CC Road.
South: Panchayat CC Road.
West: Place of Manepalli Maddi Ramudu.
North: Place of Kolikipam Janardhana Rao.

Kothagudem, 19-02-2025.
P.GANESH BABU
Advocate, Kothagudem. Cell: 98492 46278

'తెలుగును ప్రాచీన భాషగా గుర్తించాలి'

భీమవరం టౌన్ : ప్రపంచంలో ఎన్నో భాషలు ఉన్నాయని, మన తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని, తెలుగు భాషా ఔన్నత్యంపై బాలబాలికల్లో తెలియజెప్పేలా చేస్తున్న ఈ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని తెలుగు పండితులు, రచయిత కలిగొట్ల గోపాలశర్మ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, తెలుగు భాషాభివృద్ధి సంఘం అధ్వర్యంలో వీరమ్మ పార్క్ తెలుగు తల్లి విగ్రహం వద్ద ప్రపంచ మాతృభాషా దినోత్సవ వేడుకలను బుధవారం ప్రారంభించారు. తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా గోపాలశర్మ మాట్లాడుతూ తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని అన్నారు. తెలుగు భాషాభివృద్ధి సంఘం సభ్యులు అరసవల్లి సుబ్రమణ్యం, బొక్కా వాసు, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ వివిధ పాఠశాలల విద్యార్థులకు పోటీలను నిర్వహించి 21న ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషాభివృద్ధి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆకివీడు : భాషాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మండలంలో గత రెండు రోజులుగా పలు పాఠశాలల్లో ఈ భాషాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మండలంలోని అజమూరు గరువు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్విఎస్.నారాయణ విద్యార్థులకు ఈరోజు హిందీ భాష విలువ ప్రాధాన్యతలను తెలియజేశారు. పాఠశాలలోని మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థుల చేత, హిందీ పఠనం, రచన, సంభాషణ, నాటక ప్రదర్శన, వ్యాకరణం వర్ణమాల గుణింతాలు వంటి అంశాలను రాయడంతో పాటు అభినయంతో చేసి చూపించడం నేర్పించారు. విద్యార్థులు పాల్గొన్నారు.

'చిన్నారి బాలలకు కృత్యాలాధారంగా నేర్పించాలి'

పెనుమంట్ర : అంగన్వాడీ కేంద్రాల్లో విద్య పొందే మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు కృత్యాలు ఆధారంగా నేర్పాలని జిల్లా రీసోర్స్ పర్సన్స్ నాగరాజు, సత్యనారాయణ రాజు, పి.వరలక్ష్మి అన్నారు. బుధవారం పెనుమంట్ర జెడ్పి ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని అంగన్వాడీలకు జరుగుతున్న రెండో రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన వివిధ కృత్యాలు నిర్వహించారు. శిక్షణ పొందుతున్న అంగన్వాడీ కార్యకర్తలను పలు గ్రూపులుగా ఏర్పాటు చేసి, ఒక్కో గ్రూప్ నుంచి ఒక్కొక్కరు వచ్చి, వివిధ కృత్యాలు పిల్లలకు ఎలా చెప్పేది రోల్ ప్లే చేసి చూపించారు. చురుకుగా కృత్యాలు నిర్వహించారు.

ఆకివీడు : అంగన్వాడీలకు ఆరు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను అనునిత్యం జరిగే పాఠశాలలో అమలులో పెట్టాలని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్టు అధకారి పి.శ్యాంసుందర్ సూచించారు. మండలంలోని అంగన్వాడీలకు ఆరు రోజుల పున్శ్చరణ తరగతుల శిక్షణా కార్యక్రమంలో రెండవ రోజు బుధవారం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డిఆర్పిలు సర్వశిక్ష అభియాన్ రిసోర్స్ పర్సన్ రమేష్, హెచ్ఎం పోతరాజు, ఐసిడిఎస్ పిఒ వాణి విజయరత్నం, సూపర్వైజర్ రత్నకుమారి పాల్గొన్నారు.

బావాయి పాలెం హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్

గణపవరం : ఈనెల 16న నిడమర్రు మండలం బావాయిపాలెం గ్రామ శివారులో దూలరేవు వద్ద స్థానిక నివాసి మజ్జి ఏసు(26)ని చేయి నరికి హత్య చేసిన పిల్లి ఏసుబాబు, పిల్లి అన్నవరం, గెద్దాడ శ్రీనివాసరావుని బుధవారం కలిగొట్ల వంతెన వద్ద అరెస్టు చేసినట్లు ఏలూరు డిఎస్ పి.శ్రావణ కుమార్ తెలిపారు. గణపవరంలో ఉన్న నిడమర్రు సిఐ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రావణకుమార్ మాట్లాడుతూ మెదటి ముద్దాయి పిల్లి ఏసుబాబు భార్యతో తన ఇంటి పక్కన నివాసం ఉంటున్న మజ్జి ఏసు మాట్లాడుతున్నాడని అనుమానంతో తన భార్యతో మాట్లాడకూడదని కులపెద్దల వద్ద గొడవ పెట్టినా మజ్జిఏసు తన భార్యకి మెసేజ్ పెడుతున్నాడని అనుమానంతో మెదటి ముద్దాయి పిల్లి ఏసుబాబు తండ్రి పిల్లి అన్నవరంకి చెప్పి మజ్జి ఏసుని చంపాలని ఇద్దరు నిర్ణయించారు. హత్యకు కోలమూరు గ్రామానికి చెందిన గెద్దాడశ్రీనివాసరావు సహకరించినట్లు చెప్పారు. ఈనెల 15వ తేదీన పిల్లి ఏసుబాబు భార్య మెసేజ్ పెట్టినట్లు నాటకం ఆడి మజ్జి ఏసుని రప్పించినట్లు చెప్పారు. దీనికి ముందు ముద్దాయిలు ముగ్గురు కలసి ఉండి మండలం మహదేవపట్నం చేరుకొని హత్యకు సిద్ధపడినట్లు తెలిపారు. మృతుడు మజ్జి ఏసు మహదేవపట్నం మెటారు సైకిలుపై పిల్లి ఏసుబాబు భార్య కోసం ఆయన అత్తవారింటికి వెళ్లి డాబా పైకి వెళ్లగా అక్కడే ఉన్న ముగ్గురు ముద్దాయిలు మజ్జిఏసుని ఇష్టం వచ్చినట్లు కొట్టగా ఏసు కేకలు వేయటం, చుట్టు పక్కలవారు రావటంతో అక్కడ చంపటం కుదరదని భావించిన ముద్దాయిలు గ్రామ పెద్దల దగ్గర పెడతామని చెప్పి, బావాయిపాలెం శివారు కొత్తకోడు పుంత వద్ద గీత కత్తితో మజ్జి ఏసు కుడిచేయి నరకటంతో రక్తస్రావమై ఏసు చనిపోవటం జరిగినట్లు చెప్పారు. హత్యకు ఉపయోగించిన కత్తిని, మోటార్ సైకిల్, 5 సెల్ ఫోనులు స్వాదీనం చేసుకొని ముద్దాయిలు మగ్గురిని తాడేపల్లిగూడెం కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. నిడమర్రు సిఐ ఎంవి.సుభాష్, గణపవరం ఎస్ఐ ఎ.మణికుమార్, నిడమర్రు ఎస్ఐ ఎన్.వీరప్రసాద్ పాల్గొన్నారు.

కులాన్ని, మహిళల్ని కించపరచిన వారిపై కేసు

నరసాపురం: సోషల్ మీడియాలో కులాల్ని కించపరుస్తూ, మహిళలతో అసభ్యకరంగా మాట్లాడుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఇన్ఛార్జి నరసాపురం రూరల్ ఎస్ఐ వై.నాగలక్ష్మి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామానికి చెందిన కొల్లాబత్తుల శివకుమార్ కువైట్లో ఉంటూ సామాజిక మాధ్యమంలో శెట్టిబలిజ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ ఆ సామాజిక వర్గ మహిళలను అసభ్యకరంగా మాట్లాడారన్నారు. శివకుమార్తో పాటు కువైట్ నుంచి కసి సాయి కుమార్(అమలాపురం), క్రేజీ సురేష్(వీరవాసరం), పట్టూరి శ్రీనివాస్(రైల్వే కోడూరు, కడప) అసభ్యంగా ప్రవర్తించారన్నారు. తమ మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడిన వారిపై మొగల్తూరు మండలం కాళీపట్నం గ్రామానికి చెందిన గుబ్బల రాజేష్ ఫిర్యాదు చేశారన్నారు. రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగలక్ష్మి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గ్రామపంచాయతి కార్యాలయం, ఆచంటవేమవరం, ఆచంట మండలం

టెండరు ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట మండలం, ఆచంటవేమవరం గ్రామ పంచాయితి యొక్క ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా సిబ్బందికి నియామకం చేయుటకు సీల్డు టెండర్లు ది.02-03-2025వ తేదీన ఉదయం గం.11.30 ని॥లకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. మరియు అదేరోజు గం.12.30 ని॥లకు హాజరైన టెండరు దారలు సమక్షములో సదరు టెండర్లు తెరవబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు ఆఫీసు పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

క్రమ సంఖ్య	ఐటం వివరం	పోస్టుల సంఖ్య	చెల్లింవలసిన ధరావత్తు మొత్తం
1.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన నీటి సరఫరా పనులు నిర్వహణ కొరకు	4	రూ.100/-
2.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన పారిశుధ్య పనులు నిర్వహణ కొరకు	7	రూ.100/-
3.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన వీధి లైట్లు పనులు నిర్వహణ కొరకు	2	రూ.100/-
4.	2025-2026 సం॥రం నకు గాను ఎలక్ట్రికల్ సామానులు సరఫరా		రూ.100/-
5.	2025-2026 సం॥రం నకు గాను ప్రజా ఆరోగ్య సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-
6.	2025-2026 సం॥రం నకు గాను నీటి సరఫరా సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-

పి.చంద్రశేఖరరావు
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, ఆచంటవేమవరం

ది. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, ఏలూరు

ద్వారకా తిరుమల బ్రాంచి, టెంపుల్ రోడ్, ద్వారకా తిరుమల
ఫోన్ : 08829-271422, సెల్ : 9704678831

బహిరంగ వేలం ప్రకటన

ది.జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ ద్వారకా తిరుమల బ్రాంచి, టెంపుల్ రోడ్, ద్వారకా తిరుమలలో ఈ దిగువ తెలిపిన బకాయిదారులు సదరు బ్యాంకులో పర్సనల్ ఋణములు తీసుకుని తిరిగి చెల్లించకపోవడం వలన బ్యాంకునకు తనఖా పెట్టిన స్థిరాస్తులను ఈ దిగువ తెలిపిన తేదీన సేల్ ఆఫీసరు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ ద్వారకా తిరుమల బ్రాంచ్ వారిచే ఈ దిగువ తెలిపిన తేదీన బహిరంగముగా వేలము వేయబడును. కావున ఆసక్తి గలవారు వేలము పాటలో పాల్గొనవచ్చును. ఇతర వివరములకు బ్యాంకు పనిచేయు వేళలో బ్యాంకు మేనేజరు గారిని సంప్రదించవచ్చును.

వ. నెం.	ఇ.వి.నెం.	అప్పుదారు పేరు తండ్రి పేరు	ఆస్తి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణము నెం.	సరిహద్దులు	చెల్లించవలసిన బకాయి	వేలం తేదీ	అప్పు నెం.
1.	176/ 2021-22	చిలుకూరి వెంకటేశ్వరరావు తండ్రి.వీరరాఘవయ్య హెచ్.లింగంపాలెం ద్వారకాతిరుమల (మం)	వేంపాడు, ద్వారకా తిరుమల మండలం	67-8బి	య.0.05ట్లు లేదా 242 చ॥గ॥లు	తూర్పు:రోడ్డు భీమేశ్వరరావు స్థలం దక్షిణం: దుర్గామాణిక్యాల రావు స్థలం పడమర: ఆనె రాజకుమారి స్థలం ఉత్తరం: చింతమనేని సూర్యనారాయణ స్థలం	రూ.3,24,684/- +వడ్డీ +ఖర్చులు	27-02-2025 ఉదయం 11 గం॥లకు ద్వారకా తిరుమల బ్రాంచ్ నందు	70700 4112 979

స్థలం: ద్వారకాతిరుమల, 18-02-2025.
సం/- **బ్రాంచి మేనేజర్**, ద్వారకా తిరుమల బ్రాంచ్, ద్వారకా తిరుమల
సం/- **ఎం.దిలీప్**, సేల్స్ ఆఫీసర్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి॥

గ్రామపంచాయతి కార్యాలయం, పెనుమంచిలి, ఆచంట మండలం

టెండరు ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట మండలం, పెనుమంచిలి గ్రామ పంచాయితి యొక్క ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా సిబ్బందికి నియామకం చేయుటకు సీల్డు టెండర్లు ది.02-03-2025వ తేదీన ఉదయం గం.11.30 ని॥లకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. మరియు అదేరోజు గం.12.30 ని॥లకు హాజరైన టెండరు దారలు సమక్షములో సదరు టెండర్లు తెరవబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు ఆఫీసు పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

క్రమ సంఖ్య	ఐటం వివరం	పోస్టుల సంఖ్య	చెల్లింవలసిన ధరావత్తు మొత్తం
1.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన నీటి సరఫరా పనులు నిర్వహణ కొరకు	2	రూ.100/-
2.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన పారిశుధ్య పనులు నిర్వహణ కొరకు	2	రూ.100/-
3.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన వీధి లైట్సు పనులు నిర్వహణ కొరకు		రూ.100/-
4.	2025-2026 సం॥రం నకు గాను ఎలక్ట్రికల్ సామానులు సరఫరా		రూ.100/-
5.	2025-2026 సం॥రం నకు గాను ప్రజా ఆరోగ్య సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-
6.	2025-2026 సం॥రం నకు గాను నీటి సరఫరా సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-
7.	2025-2026 సం॥రం నకు గాను స్టేషనరీ బుక్స్ అండ్ పామ్స్ సమానులు సరఫరా		రూ.100/-

యస్.దుర్గాప్రసాద్
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, పెనుమంచిలి

గ్రామపంచాయతి కార్యాలయం, కోడేరు, ఆచంట మండలం

టెండరు ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట మండలం, కోడేరు గ్రామ పంచాయితి యొక్క ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా సిబ్బందికి నియామకం చేయుటకు సీల్డు టెండర్లు ది.02-03-2025వ తేదీన ఉదయం గం.11.30 ని॥లకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. మరియు అదేరోజు గం.12.30 ని॥లకు హాజరైన టెండరు దారలు సమక్షములో సదరు టెండర్లు తెరవబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు ఆఫీసు పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

క్రమ సంఖ్య	ఐటం వివరం	పోస్టుల సంఖ్య	చెల్లింవలసిన ధరావత్తు మొత్తం
1.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన నీటి సరఫరా పనులు నిర్వహణ కొరకు	2	రూ.100/-
2.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన పారిశుధ్య పనులు నిర్వహణ కొరకు	2	రూ.100/-
3.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన వీధి లైట్లు పనులు నిర్వహణ కొరకు		రూ.100/-
4.	2025-2026 సం॥రం నకు గాను ఎలక్ట్రికల్ సామానులు సరఫరా		రూ.100/-
5.	2025-2026 సం॥రం నకు గాను ప్రజా ఆరోగ్య సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-
6.	2025-2026 సం॥రం నకు గాను నీటి సరఫరా సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-
7.	2025-2026 సం॥రం నకు గాను స్టేషనరీ బుక్స్ అండ్ పామ్స్ సమానులు సరఫరా		రూ.100/-

యస్.దుర్గాప్రసాద్
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, కోడేరు